


www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**

బుధవారం జనవరి 24,2024

శ్రీ శోభకృత్ నామ సంవత్సరంఉత్తరాయణం - హేమంత ఋతువుపుష్య మాసం - శుక్ల పక్షంతిథి:చతుర్దశి రా9.32 వరకువారం:బుధవారం (సౌమ్యవాసరే) నక్షత్రం:ఆర్ద్ర ఉ6.46 వరకు తదుపరి పునర్వసుయోగం:వైధృతి ఉ8.19 వరకు కరణం:గరజి ఉ9.14 వరకు తదుపరి వణిజ రా9.32 వరకువర్జ్యం:రా7.26 - 9.08దుర్ముహూర్తము:ఉ11.50 - 12.34అమృతకాలం:తె5.34నుండిరాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ7.30 - 9.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి

సంపుటి : 08 సంచిక : 123 వైఎస్ఆర్/కడప బుధవారం 24 జనవరి 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 08 Issue : 123 YSR/KADAPA Wednesday, 24 January 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# అయోధ్య నుంచి రాగానే.. కొత్త పథకం ప్రకటించిన ప్రధాని మోదీ

దిల్లీ: జనవరి 23 (తరణం బ్యూరో)అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం నుంచి రాగానే ప్రధాని మోదీ కీలక ప్రకటన చేశారు. ' ప్రధానమంత్రి సూర్యోదయ యోజన' పేరిట సరికొత్త పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా దేశ వ్యాప్తంగా కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అయోధ్య నుంచి దిల్లీ చేరుకున్న ఆయన ఈ పథకంపై మంత్రులు, అధికారులతో చర్చించారు. అనంతరం 'ఎక్స్' వేదికగా మోదీ ప్రకటించారు."సూర్యవంశానికి చెందిన రాముడి నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ నిరంతరం శక్తిని పొందుతుంటారు. ఈరోజు అయోధ్యలో రామ్‌లల్లా ప్రతిష్ఠాపన శుభ సందర్భంగా భారతదేశంలోని ప్రజలు తమ ఇళ్లపై సొంత సౌర వ్యవస్థను కలిగి ఉండాలన్న నా సంకల్పం మరింత బలపడింది. ఈ పథకంలో భాగంగా దేశవ్యాప్తంగా కోటి ఇళ్లపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయబోతున్నాం" అని మోదీ ఎక్స్ వేదికగా తెలిపారు. ఈ నిర్ణయం పేద, మధ్యతరగతి ప్రజల కరెంటు



బిల్లులను తగ్గించడమే కాకుండా, ఇంధన రంగంలో భారత్ స్వావలంబన దిశగా పయనించేందుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు.

# నేతాజీ జయంతి.. స్వాతంత్ర్య సమరయోధుడికి సీఎం జగన్ నివాళులు



తాడేపల్లి: జనవరి 23 (తరణం బ్యూరో)స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ శుభాష్ చంద్రబోస్ 127వ జయంతి నేడు. ఈ సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఘన నివాళులు అర్పించారు.నేతాజీ దేశ సేవను, ధైర్య సాహసాలను సీఎం జగన్ ప్రశంసించారు.స్వతంత్ర భారతావనే లక్ష్యంగా పోరాడి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. యువతలో స్ఫూర్తిని నింపి వారిని స్వతంత్ర పోరాటంలో భాగస్వాములను చేశారని అన్నారు. .నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నానని తెలిపారు. ఈ మేరకు ట్విటర్ ద్వారా స్పందించారు.

# అయోధ్యలో మరో చరిత్రాత్మక ఘట్టం.

## . సామాన్య భక్తులకు దర్శన భాగ్యం



అయోధ్య: జనవరి 23 (తరణం బ్యూరో)అయోధ్య రామమందిర తలుపులు సామాన్య భక్తులకు తెరుచుకోవటంతో మరో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. మంగళవారం ఉదయం నుంచి స్వామివారి దర్శన భాగ్యానికి సామాన్యులను అనుమతించారుసోమవారం ఘనంగా జరిగిన ప్రాణప్రతిష్ఠ తర్వాత కేవలం అతిథులు మాత్రమే శ్రీరాముడిని దర్శించుకున్నారు. ఇక నుంచి సామాన్య భక్తులందరూ బాలరాముడిని దర్శించుకోవచ్చు.సామాన్యులను స్వామివారి దర్శననానికి మంగళవారం నుంచి అనుమతిస్తామని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ముందే ప్రకటించింది. దీంతో భక్తులు సోమవారం అర్ధరాత్రి నుంచే మందిరం వద్దకు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రభుత్వం ముందు జాగ్రత్తగా భారీ ఎత్తున బలగాలను మోహరించింది. దర్శనం, హారతి వేళల వివరాలను ట్రస్ట్ తమ వెబ్‌సైట్‌లో వెల్లడించింది. రాముడి దర్శనం చేసుకోవాలనుకునే భక్తులు తప్పనిసరిగా ఆధార్‌కార్డు లాంటి ఏదో ఒక గుర్తింపు పత్రం తీసుకెళ్లాలి. హారతి కార్యక్రమానికి ఉచితంగానే పాస్ ఇస్తారు కానీ అవి పరిమితంగా ఉంటాయి. ఆన్‌లైన్‌లో కానీ, ప్రత్యక్షంగా ఆలయం వద్ద కానీ పాస్ తీసుకున్న వాళ్లకే ఆ సమయంలో అనుమతిస్తారు. పదేళ్లలోపు పిల్లలకు మాత్రమే మినహాయింపు ఉంది.వశకపు నిర్మాణ అద్భుతం!దర్శన వేళలు :ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకుజాగరణ హారతి :ఉదయం 6.30 గంటలకు (ఒక రోజు ముందుగానే అడ్వాన్స్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది)సంధ్యా హారతి:హరాత్రి 7.30 గంటలకు (అందుబాటును బట్టి అదే రోజు బుక్ చేసుకునే సదుపాయం ఉంది)బాలరాముడి దర్శనం/హారతి పాస్‌లకు ఆన్‌లైన్ బుకింగ్ ఇలా..శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధికారిక వెబ్‌సైట్‌కు వెళ్లాలి.మీ మొబైల్ నంబరుతో సైన్ ఇన్ అయి ఓటీపీ ఎంటర్ చేస్తే మీ రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.ఒకసారి లాగిన్ అయిన తర్వాత.. 'మై ప్రొఫైల్' సెక్షన్‌లోకి వెళ్లి మీ గుర్తింపు వివరాలు, చిరునామా వంటివి నమోదు చేయాలి.ఆ తర్వాత హారతి/దర్శనం టైమ్ స్లాట్లను ఎంచుకుని.. పాస్ కోసం బుక్ చేసుకోవాలి.ఆలయ ప్రాంగణంలోకి వెళ్లిన తర్వాత కౌంటర్‌లో మీ పాస్‌లు తీసుకుని దర్శనానికి వెళ్లొచ్చు

# నేతాజీ స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదాం: చంద్రబాబు



అమరావతి: జనవరి 23 (తరణం బ్యూరో)స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు నివాళులర్పించారు. పోరాటం అనేది లేకపోతే సగం జీవితాన్ని కోల్పోయినట్లేనంటూ నేతాజీ చెప్పిన మాటల్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన స్ఫూర్తితో అరాచక శక్తులపై పోరాడదామని పిలుపునిచ్చారు. నేతాజీ జయంతిని దేశం శౌర్యదినోత్సవంగా నిర్వహిస్తోన్న వేళ ఆ దేశభక్తుని సేవలు స్మరించుకుందామని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పోస్ట్ చేశారు.

# మహిళా సాధికారతకు దన్నుగా నిలిచాం: సీఎం జగన్

అనంతపురం, జనవరి 23 (తరణం బ్యూరో): మహిళా సాధికారత సాధన.. సంక్షేమం అమలులో ఆంధ్రప్రదేశ్.. దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధుల్ని మంగళవారం ఉరవకొండలో విడుదల చేశారాయన. అంతకు ముందు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "చిక్కటి చిరునవ్వుల మధ్య ఇంతటి ప్రేమానురాగాల మధ్య ఈరోజు దేవుడి దయతో మరో మంచి కార్యక్రమం ఉరవకొండ నుంచి చేస్తున్నాం. నాలుగు సంవత్సరాల క్రితం మనందరి ప్రభుత్వం ప్రారంభించిన వైయస్సార్ ఆసరా అనే గొప్ప కార్యక్రమాన్ని ఈరోజు ఇక్కడి నుంచి బటన్ నొక్కి ఆ వాగ్దానాన్ని ఈరోజు పూర్తి చేయబోతున్నాం. దేశ చరిత్రలోగానీ, మహిళా చరిత్రలోగానీ, మహిళా సాధికారతకు ఇంత బాధ్యతగా ఇంత మమకారం చూపుతూ ఈ 56 నెలల్లో మనం చేసిన ఈ ఒక్క పథకానికి సంబంధించి ఏకంగా ఈరోజు సొమ్ముతో కూడా కలుపుకొంటే అక్షరాలా రూ.25,570 కోట్లు ఖర్చు చేస్తున్నాం. .. ఈరోజు నేను గర్వంగా చెబుతున్నా. దేశ చరిత్రలో ఎక్కడా జరగని విధంగా, రాష్ట్రంలో ఎప్పుడూ చూడని విధంగా 21 శతాబ్దపు ఆధునిక భారతీయ మహిళ మన గడ్డమీద, గడపగడపలోనూ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో 56 నెల్లలో ప్రతి అడుగూ మీ బిడ్డ ప్రభుత్వం వేసింది. మహిళా సాధికారతకు దన్నుగా ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా 56 నెలల్లో సంక్షేమం, అభివృద్ధిలో తేడా కనిపించే విధంగా అడుగులు పడుతున్నాయి. అర్హత మాత్రమే ప్రామాణికంగా తీసుకుంటే వివక్షకు, లంచాలకు చోటు లేకుండా ప్రతి పథకం మన రాష్ట్రంలో అమలవుతోంది. అర్హత కేవలం అదే.. ఈరోజు రూ.6,400 కోట్లు నా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు నేరుగా ఇచ్చేలా అడుగులు వేస్తున్నాం. ఈ ఒక్క పథకానికి(వైఎస్సార్ ఆసరా) సంబంధించి 25,570 కోట్లు ఈరోజు మనం ఖర్చు చేస్తున్నాం. 79 లక్షల మందికి మంచి జరిగిస్తూ ఇప్పటికే 3 దఫాల్లో రూ.19,178 కోట్లు ఇవ్వడమే కాక, నాలుగో దఫా కింద రూ.6,400 కోట్లు కలుపుకొంటే రూ.25,570 కోట్లు నా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు నేరుగా పోతోంది. ఈ 56 నెలల కాలంలో అక్కచెల్లెమ్మలను చేయి పట్టుకొని నడిపిస్తూ సున్నా వడ్డీ కింద 4968 కోట్లు నా పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు మీ బిడ్డ ప్రభుత్వం నేరుగా అక్కచెల్లెమ్మలకు ఇచ్చింది. వాళ్ల కాళ్ల మీద నిలబెట్టడం కోసం వైయస్సార్ సున్నా వడ్డీ, వైయస్సార్ ఆసరా రెండు కార్యక్రమాలు తీసుకుంటే 31వేల కోట్లు నా అక్కచెల్లెమ్మలకు ఇవ్వగలిగాం. ఈరోజు నేడు విడుదల చేస్తున్న రూ. 6,400 కోట్లతో కలుపుకొంటే మనందరి ప్రభుత్వం 56 నెలల కాలంలో నేరుగా మీ బిడ్డ బటన్ నొక్కడం, నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి పంపిన సొమ్ము రూ.2.53 లక్షల కోట్లు. ఎక్కడా ఎవరూ ఎవరికి ఇస్తున్నాం అనేది వ్యత్యాసం చూపించడం లేదు. గతంలో ఏ పథకం కావాలన్నా మొదట అడిగే ప్రశ్న మీరు ఏ పార్టీ వారు అని?



అంతటితో ఆగిపోయేది కాదు జన్మభూమి కమిటీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి దాకా ప్రతి ఒక్కరికీ లంచాలు. ఈరోజు 2.53 లక్షల కోట్లు ఎక్కడా కులం చూడటం లేదు, మతం, ప్రాంతం, వర్గం, చివరికి మీరు ఏ పార్టీ అని కూడా చూడకుండా మన పార్టీకి ఓటు వేయకపోయినా అర్హత మాత్రమే ప్రమాణికంగా ప్రతి కుటుంబానికి పోతోంది. ఇంటింటా అక్కచెల్లెమ్మల మీద ఇంత బాధ్యతగా మమకారం చూపుతున్న ప్రభుత్వం మనది మాత్రమే.ఏ ఒక్కరూ రోడ్డు మీదకు రావాల్సిన అవసరం లేకుండా. దేశం మొత్తం వినిపించాలి.. చే 14 రోజులపాటు ఫిబ్రవరి 5వ తేదీ దాకా పండుగ వాతావరణంలో నాలుగో విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు రూ.6,400 కోట్లు ఇచ్చే కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతుంది. ానీ, ఇవాళ.. ఈరోజు అవే సంఘాలు తలెత్తుకొని నిలబడుతున్నాయి. ఈరోజు ఏకంగా 91 శాతం అక్కచెల్లెమ్మలు ఏ గ్రేడ్, బీ గ్రేడ్‌లో సంఘాలు ఉన్నాయి.ఔట్ స్టాండింగ్ కింద 18 శాతం అక్కచెల్లెమ్మల రుణాలు ఎన్‌పీఏలుగా పడిపోయే కార్యక్రమం అప్పట్లో జరిగితే.. ఈరోజు పొదుపు సంఘాల్లో రుణాల రికవరీ 99.83 శాతంతో ఎన్‌పీఏలు కేవలం 0.17 శాతం మాత్రమే కనిపిస్తున్నాయి. అక్కచెల్లెమ్మల సాధికారత ఉద్యమానికి మనందరి ప్రభుత్వం ఎంతగా నిలబడగలిగిందని చెప్పడానికి ఇవన్నీ ఉదాహరణలే. ప్రతి అడుగులోనూ అక్కచెల్లెమ్మలు సంతోషంగా ఉండాలి, వాళ్ల కుటుంబాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని తపన, తాపత్రయంతో అడుగులు పడిన రోజులు ఈ 56 నెలల కాలంలోనే. సాధికారత దిశగా అడుగులు వేసే కార్యక్రమం జరిగింది. ఏకంగా అక్కచెల్లెమ్మలకు నామినేటెడ్ పదవుల్లో 50 శాతం వారికే ఇచ్చేట్టుగా చట్టం చేసిన ప్రభుత్వం కూడా మీ బిడ్డ ప్రభుత్వమే. ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని అడుగులు పడ్డాయి. నామినేషన్ పనుల్లో ఇచ్చే కాంట్రాక్ట్ పనులు కూడా 50 శాతం అక్కచెల్లెమ్మలకే ఇవ్వాలని చట్టం చేసిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వం. భద్రత విషయంలోనూ.. దేశ చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా భద్రతపై ధ్యాస పెట్టిన ప్రభుత్వం మీ బిడ్డ ప్రభుత్వమే. ప్రతి గ్రామంలో ఒక సచివాలయం, ఒక మహిళా కానిస్టేబుల్ నియమితులయ్యారు. దిశ యాప్ తీసుకొచ్చాం. ప్రతి అక్కచెల్లెమ్మల ఫోన్లలో 1.46 కోట్ల మంది ఫోన్లలో దిశ యాప్ డౌన్‌లోడ్ అయ్యింది. ఎస్‌వోఎస్ బటన్ నొక్కితే చాలు, ఐదు సార్లు ఫోన్ షేక్ చేసినా చాలు.. పోలీస్ సోదరుడి దగ్గర నుంచి ఫోన్ వస్తుంది. 10 నిమిషాల్లోనే పోలీస్ సోదరుడు వచ్చి ఏమైందని అడిగే గొప్ప వ్యవస్థ పుట్టుకొచ్చింది కూడా మీ బిడ్డ పరిపాలనలోనే అని సీఎం జగన్ ప్రసంగించారు.

# జిల్లాల్లో షర్మిల పర్యటన



అమరావతి: జనవరి 23 (తరణం బ్యూరో) రాష్ట్ర కాంగ్రెస్ కొత్త అధ్యక్షురాలు షర్మిల ఈనెల 23 నుంచి 31 వరకు తొమ్మిది రోజులపాటు జిల్లాల్లో పర్యటించనున్నారు. శ్రీకాకుళం జిల్లాతో మంగళవారం నుంచి ఆమె పర్యటన ప్రారంభం కానుంది.ఉదయం 8 నుంచి 11 గంటల వరకు శ్రీకాకుళం జిల్లాలో పార్టీ పరిస్థితిపై ఇచ్ఛాపురంలో సమీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం 2.30 నుంచి 3.30 గంటల వరకు పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి పార్వతీపురంలో సమీక్షిస్తారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు విజయనగరం జిల్లా సమీక్షను విజయనగరంలో నిర్వహిస్తారు. 24న విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, 25న కాకినాడ, అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, 26న తూర్పు గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో పర్యటించి పార్టీ పరిస్థితిపై సమీక్ష నిర్వహిస్తారు. 27న గుంటూరు, పల్నాడు, 28న బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, 29న తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, 30న శ్రీసత్యసాయి, అనంతపురం, కర్నూలు, 31న నంద్యాల, వైయస్ఆర్ జిల్లాల్లో షర్మిల పర్యటిస్తారు.

# ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు



ఒంటిమిట్ట జనవరి 23 తరణం విలేఖరి తెలుగుదేశం పార్టీ భవిష్యత్ ఉజ్వల నేత, ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశాజ్యోతి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మాజీ టిడిపి కల్లుగీత కార్పోరేషన్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ కొమర వెంకట నరసయ్య ఆధ్వర్యంలోమంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుకవైపున గల తెలుగుదేశం పార్టీ జెండా దిమ్మె వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి మాజీ అధ్యక్షులు మామిడి శ్రీనివాసులు, మాధవరం టిడిపి నేత భోగ శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మహబూబ్ సుభాన్, ఒంటిమిట్ట టిడిపి యువ నాయకులు మోదుగుల హరి రాయల్, చిన్నకొత్తపల్లి టిడిపి నాయకుడు మధుసూదన్,కల్లా ఎల్లయ్య, మోదుగుల లక్ష్మీ నరసయ్య, ఒంటిమిట్ట మైనార్టీ నాయకులు నఫీ ఉల్లా, కమల్ భాష, మల్కటి పల్లి నాయకుడు చంద్ర,దర్జీ పల్లె అయ్యవారయ్య, యాగల తిరుపాలు ఒంటిమిట్ట హరిజనవాడ చెందిన పలువురు యువకులు ముస్లిం యువకులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం నారా లోకేష్

### - మేడా విజయ శేఖర్ రెడ్డి
### అట్టహాసంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



రాజంపేట. జనవరి. 23 (తరణం ప్రతినిధి)రాష్ట్ర భవిష్యత్తుకు ఆశాకిరణం నారా లోకేష్ బాబే నని టిడిపి నాయకులు మేడా విజయ్ శేఖర్ రెడ్డి (మేడా బాబు) అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు మేడా విజయ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. జాతీయ రహదారి వద్ద గల మేడా విజయ శేఖర్ రెడ్డి తన కార్యాలయంలో భారీ కేకు కోసి నాయకులు, అభిమానులు, కార్యకర్తల నడుమ ఘనంగా వేడుకలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు, బాలింతలు, రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేడా విజయ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యావంతుడు, మేధావి, నిరంతర శ్రమజీవి అయిన లోకేష్ బాబు నాయకత్వం రాష్ట్రానికి అవసరమని అన్నారు. యువగళం పాదయాత్రను పోలీసులతో రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా అడ్డుకున్నా మొక్కవోని దీక్షతో పాదయాత్ర విజయవంతంగా ముగించిన ధీరుడు లోకేష్ అని కొనియాడారు. ప్రజలు ఆదరిస్తున్న టిడిపి మేనిఫెస్టో రూపకల్పన వెనుక లోకేష్ కృషి ఉందని తెలిపారు. అటువంటి విజన్

ఉన్న నాయకుడు మన రాష్ట్రంలో ఉండడం తెలుగుదేశం పార్టీకే కాకుండా రాష్ట్ర ప్రజానీకానికి కూడా అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగు యువత అధ్యక్షులు రాము యాదవ్ ,తెలుగు యువత ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్,శివయ్య, తెలుగుదేశం పార్టీ ఆరు మండలాల ప్రముఖ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు..

### తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు



నెల్లూరు జనవరి 23(తరణం బ్యూరో )వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ కలిసి పని చేయాలని టిడిపి తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు కోరారు. సైదాపురం లోని టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుబ్రహ్మణ్యం రాజు మాట్లాడుతూ.. యువ గళం పేరిట నారా లోకేష్ రాష్ట్రంలోని నియోజకవర్గాల్లో పర్యటించారని, అన్ని ప్రాంతాల్లో ప్రజల నుండి విశేష స్పందన లభించిందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ రాజు, మాజీ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ మండల ఉప అధ్యక్షుడు సురేంద్ర,యువత అధ్యక్షులు కిరణ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మస్తాన్ నాయుడు, రమణయ్య నాయుడు, దశయ్య నాయుడు, శ్రీనివాసులు నాయుడు, ఎస్ సెల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి కోడూరు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ జన్మదిన సందర్భంగా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టి పళ్ళు పంపిణీ



(అనకాపల్లి.జనవరి23, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా ఏరియా ఎన్టీఆర్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు రొట్టి పళ్ళు సుమారు 100 మందికి మరియు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందరికీ పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు చీరలు దుప్పట్లు మరియు అన్నదానం కార్యక్రమాలు నెరవేర్చడం జరుగుతుందని ఈ సంవత్సరం పార్లమెంట్ కార్యాలయంలో 500 మంది పేదలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలా గోవింద సత్యనారాయణ జనసేన నాయకులు పరుచూరి భాస్కరరావు యువ నాయకులు దాడి రత్నాకర్ సమక్షంలో పార్లమెంట్ కార్యాలయంలో జరుగుతుందని నాగ జగదీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోట్ని రామకృష్ణ ధనాల విష్ణు చౌదరి పొలిమేర నాయుడు దాడి అప్పారావు మల్ల గణేష్ విల్లూరి రమణబాబు కర్రి మల్లేశ్వరరావు కొమ్మర్తి నారాయణ శ్యామ్ సుందర్ అయ్యప్ప యలమంచిలి బంగారు రాజు బుద్ధ ఈశ్వరరావు పెంటకోట వరప్రసాద్ దితరులు పాల్గొన్నారు.

# వైసీపి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు..

### ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్
### శాశ్వత పరిష్కారంపై వెంకటేశ్వరమెట్ట
### వాసులు ఎమ్మెల్యే వాసుపల్లి కి కృతజ్ఞతలు



(విశాఖపట్నం.జనవరి23, తరణం ప్రతినిధి)రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధీమా వ్యక్తం చేశారు. 27,41,42 వార్డులకు సంబంధించి ప్రతి మంగళవారం జరిగే ప్రజా దర్బార్ దొండపర్తి పరదేశమ్మ గుడి వద్ద నిర్వహించారు.ఈ మేరకు ప్రజల నుండి వచ్చిన వివిధ ఫిర్యాదులను ఎమ్మెల్యే నేరుగా స్వీకరించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు.అలాగే ఏళ్లనాటి అల్లిపురం వెంకటేశ్వర స్వామి మెట్ట ప్రజలకు శాశ్వత పరిష్కార మార్గం చూపిన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కు అక్కడి స్థానికులు జై వాసుపల్లి అంటూ.. కృతజ్ఞతలతో ముంచెత్తారు. సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూపెద్దలు వై వి సుబ్బారెడ్డి నేతృత్వంలో కలెక్టర్ ద్వారా అల్లిపురం వెంకటేశ్వర స్వామి మెట్ట దేవస్థానానికి అక్కడి 4 ఎకరాల 15 సెంట్లు స్థలానికి బదులుగా గాజువాక పెదగంట్యాడలో 78 కోట్ల విలువైన 7ఎకరాల 50 సెంట్లు ను స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు,అక్కడ 750 కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా ఈనెల 31వ తేదీన క్యాబినెట్ లో ఆమోదం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఆదర్శనీయమైన రాముడి లాంటి పాలనను అందించిన జగన్మోహన్ రెడ్డి కి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆశీస్సులతో దక్షిణ ప్రజల శాశ్వత సమస్యలకు పరిష్కారం చూపగలుగుతున్నామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు,మండల ప్రెసిడెంట్స్, వార్డ్ ప్రెసిడెంట్స్, క్లస్టర్ ఇంచార్జెస్,స్టేట్ డైరెక్టర్లు, స్టేట్ %డ% జిల్లా సీనియర్ నాయకులు,ఆలయ చైర్మన్లు, సచివాలయం కన్వీనర్స్, గృహశారదులు,కార్యకర్తలు, అధిక సంఖ్య లో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డి పర్యటనను విజయవంతం చేద్దాం.

### ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్, జెడ్పిటిసి ఉదయ్ కుమార్.



మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి ) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం కార్యకర్తలు, నాయకుల సమావేశం ఈనెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇంచార్జ్ నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం సొసైటీ కాలనీ లో వైకాపా కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి హాజరై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి, ఎపి ఎండిసి ఛైర్ పర్సన్ జి.షమీం అస్లాం, మున్సిపల్ ఛైర్ పర్సన్ మనుజా రెడ్డి, మదనపల్లె, నిమ్మనపల్లె రామసముద్రం మండలల ఎంపీపీలు జడ్పిటిసి సభ్యులు ఎంపీటీసీ సభ్యులు పార్టీ సర్పంచులు, ముఖ్య నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ ప్రముఖులు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, వివిధ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్న నాయకులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, మహిళలు, మండల పార్టీ అధ్యక్షులు, జెసిఎస్ కన్వీనర్లు సమావేశానికి ఆహ్వానిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. పార్టీ విధివిధానాల ఉద్దేశించి కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు నిర్వహిస్తున్న ఈ సమావేశానికి పార్టీ వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారి పిలుపునిచ్చారు.

# ఘనంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

### మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్.



మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మంగళవారం జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దొమ్మల పాటి రమేష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపితెనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు. గత నాలుగున్నర సంవత్సరాలలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుక బడిందని, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, ప్రజలు ఉపాధి లేక, యువతకు ఉద్యోగ అవకాశాలు లేక అప్పులలో ముందు అభివృద్ధి శూన్యం గా ఆంధ్రప్రదేశ్ మారిందని ఆరోపించారు. తిరిగి రాష్ట్రం అభివృధి పథంలో పరుగులు పెట్టాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి కావాలని టిడిపి అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు దొమ్మలపాటి యశస్విరాజ్, తెలుగుదేశం పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు యరబల్లి వెంకట రమణారెడ్డి, ఒకటో వార్డు అధ్యక్షుడు డాన్స్ రెడ్డప్ప, మైనార్టీ నాయకులు ఎస్ఎం రఫీ, చేనేత నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం, క్లస్టర్ ఇంచార్జ్ మేకల రెడ్డి శేఖర్, రూరల్ అధ్యక్షుడు దేవరింటి శ్రీనివాసులు, రాటకొండ సోమశేఖర్, ఎస్ ఎల్ వి రఘునాథ్, 31 వ వార్డు అధ్యక్షుడు తమ్మిశెట్టి రామకృష్ణ, కంచర్ల మల్లికార్జున్ నాయుడు, సికిందర్, కొత్తపల్లి మునిరాజా, తోఫిక్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

24.01_Thur-Tharanam 1-8.qxd 1/23/2024 7:10 PM Page 3



# రానున్న ఎన్నికల్లో పార్టీని గెలిపించడమే లక్ష్యంగా కృషి చేస్తున్న నారా లోకేష్.

### ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

### టిడిపి నాయకులు అమర్నాథ్.

మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృషి చేస్తున్నారని టిడిపి నాయకులు పారిశ్రామికవేత్త అమర్నాథ్ పేర్కొన్నారు. మంగళవారం నారా లోకేష్ జన్మదినాని పురస్కరించుకొని స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందుగల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే మల్లికార్జున సర్కిల్ నందు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలవేసి పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అందరికి పంచి పెట్టారు. అదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడం కోసం నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి పార్టీకి నూతన జవసత్వాలు నింపారని కొనియాడారు. యువత లో స్ఫూర్తి ని నింపుతూ తెలుగు యువత కు ఆశాజ్యోతి గా మారారన్నారు. అయోధ్య లో బాల రాముడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం పూర్తి అయిన వెంటనే నారా లోకేష్ జన్మదినం రావడాన్ని పురస్కరించుకొని గ్రామాలలో రామాలయాలు ఏర్పాటు చేసుకొనే విధంగా శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు ఆంజనేయుడు పంచలోహ విగ్రహాలను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తెచ్చు కోవలిసిన అవసరం అందరి పైన ఉందని, అ దిశగా ప్రజలను చైతన్య పరచడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమం లో



రాయల్ గణి మరియు పెద్ద సంఖ్యలో మహిళలు యువకులు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### - బుద్ధ నాగ జగదీష్



(అనకాపల్లి.జనవరి23, తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు 500 మందికి చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ జనసేన అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్, పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు పాల్గొన్న సమావేశానికి కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య నాయకుల సమక్షంలో నాగ జగదీశ్ 41 కేజీల కేక్ ను కట్టింగ్ చేసి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నాయకులకు కేకును తినిపించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రజల అభిమానాన్ని పొందిన యువ నాయకుడని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరుచూరి భాస్కర్ రావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడుతూ అభివృద్ధిలో 20 ఏళ్ళు వెనక్కి పోయిందని అందుకే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చంద్రబాబు కలయుకతో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు.తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాక్షస పరిపాలన సాగిందని ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడటానికి అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఈ నిరంకుశుడ్ని సాగనంపాలని అన్నారు,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీశ్వరరావు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా యువ నాయకుడు రాష్ట్రవ్యాప్తంగా యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్నారని త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంస్థలు పరిష్కరించదానికి యువ నాయకుడు నారా లోకేష్ ముందుంటారని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాదంశెట్టి నీలాబాబు కోట్ని బాలాజీ కోట్ని రామకృష్ణ దంతులూరి రాజాబాబు కాయల మురళి మల్ల గణేష్ దాడి అప్పారావు విల్లూరి రమణబాబు బుద్ద భువనేశ్వరరావు బొడ్డేడ మురళి కర్రీ మల్లేశ్వరరావు దొడ్డి జగదీష్ సాలాపు నాయుడు గుడాల సత్యనారాయణ కాయల ప్రసన్న కోట్ని ఉమా బీశెట్టి హేమ శంకర్ల పద్మలత వేదుల సూర్యప్రభ కొణతాల రత్నకుమారి బొమ్మల దేవితదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### గంటా నరహరి ఆధ్వర్యంలో లారీ నిండా కేక్





రాజంపేట.జనవరి.23 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నరహరి ఆధ్వర్యంలో మంగళవారం రాజంపేట పట్టణంలో టిడిపి శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించారు.గంటా నరహరి ఒక పెద్ద లారీ నిండా కేకును తయారు చేయించి ఆ కేకును ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఉన్నటువంటి తన కార్యాలయం నుంచి రైల్వే స్టేషన్ ,ఆర్ఎస్ రోడ్డు, పాత బస్టాండ్ మీదుగా టిడిపి శ్రేణులతో భారీ ర్యాలీగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు తీసుకువచ్చారు. అక్కడ నారా లోకేష్ కటౌట్ కి పాలాభిషేకం చేసి అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. నారా లోకేష్ జన్మదిన వేడుకలకు హాజరైన వారందరికీ కేకును పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించడమే లక్ష్యంగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావడం కోసం నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి పార్టీకి నూతన ఉత్సాహాన్ని నింపారని కొనియాడారు. యువతలో స్ఫూర్తిని నింపుతూ తెలుగు యువతకు ఆశాజ్యోతి గా నారా లోకేష్ మారారన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకోవలసిన అవసరం మనందరి పైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన టిడిపి శ్రేణులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మదనపల్లి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ ను కలిసిన చర్చి పాస్టర్లు.

### ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వదించిన పాస్టర్లు.

### అన్నమయ్య జిల్లా వైయస్సార్సీపి క్రైస్తవ విభాగం అధ్యక్షులు బోనాసి జాన్ బాబు.



మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం వైయస్సార్సీపి ఇన్చార్జ్ నిస్సార్ అహమ్మద్ ను చర్చి పాస్టర్లు అయన పార్టీ కార్యాలయం లో కలుసుకొని ప్రత్యేక ప్రార్ధనలు చేసి పాస్టర్లు ఆశీర్వదించడం జరిగిందని వైయస్సార్సీపి క్రైస్తవ విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు బోనాసి జాన్ బాబు తెలిపారు. అలాగే చర్చ్ పాస్టర్ శ్రీమతి జలదా ప్రసాద్ రావు ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో మొదటి సారిగా క్రైస్తవుల సమస్యలను పరిష్క రించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక క్రైస్తవ సలహా దారుగా చర్చి పాస్టర్ ను నియమించడం జరిగిందన్నారు. అలాగే మదనపల్లి మున్సిపాలిటీ మరియు మండలం నందు క్రైస్తవ మైనారిటీలకు కో ఆప్షన్ సభ్యులు గా నియమించి గౌరవించడం జరిగినదన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పాస్టర్లకు గౌరవ వేతనం మొదటిసారిగా ఇవ్వడం జరిగిందని, క్రైస్తవ కమ్యూనిటీ భవనాలను, క్రైస్తవ సమాదుల ఏర్పాటు కు స్థలాలను వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి తన సొంత నిధులతో చర్చి నిర్మాణాలకు, సమాధుల స్థలాలకు జిల్లాలో సహాయ సహకారాలు అందించారని తెలిపారు. బోనాసి జాన్ బాబు మాట్లాడుతూ త్వరలో మదనపల్లి నియోజక వర్గంలో ఉన్న అన్ని క్రైస్తవ సంఘాలు, చర్చి పాస్టర్ల సమావేశానికి పార్టీ ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ ను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో నిమ్మనపల్లి మదనపల్లి చర్చి పాస్టర్లు శ్రీమతి ప్రసాద్ రావు, చంద్రశేఖర్, బోయాజ్, సామ్యూల్, రాజు, ఇజ్రాయిల్, జీవరత్నం, సామెల్, విజయ్ కుమార్, సుధాకర్, దివాకర్, పాల్ లు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ వీధిలో శ్రీరాముని ఊరేగింపు

### రామభక్తుల శోభాయాత్ర





కడప, కార్పొరేషన్ జనవరి 23(త రణం విలేఖరి) అయోధ్యలో శ్రీరామప్రతిష్ట సందర్భంగా సోమవారం కడప బ్రాహ్మణ వీధిలోని కోదండ రామాలయం దగ్గర నుంచి బ్రాహ్మణ మహిళలు, బ్రాహ్మణులు యువత, చిన్నారులు అందరూ కలిసిభారీ ఎత్తున ర్యాలీ కార్యక్రమం నిర్వహించి రు.కోదండరాముని ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. కడప ఉత్తరాది మట ప్రతినిధి విద్యానిధి ఆచారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో బ్రాహ్మణుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బ్రాహ్మణ వీధి నుంచి అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు అక్కడ నుంచి మైల పోలీస్ స్టేషన్ మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. బ్రాహ్మణయువకులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీరామ భక్తిచాటారు.. ఈ కార్యక్రమంలో బద్రీనాథ్, కృష్ణ ప్రసాద్, రమేష్, భాస్కర్, కృష్ణారావు, భాను, ధన్వంతరి శ్రీనివాసరావు, గండి ఆచారి, అజిత్ కుమార్, సురేష్, గోపి నాద రావు, పద్మనాభరావు మొదలగువారు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డిని తరిమికొట్టండి

### టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్ రాయుడు



రాజంపేట.జనవరి.23 (తరణం ప్రతినిధి)ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఎన్నో రకాల నెరవేర్చ లేనటువంటి హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో చిత్తుచిత్తుగా ఓడించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎమ్మెల్సీ ,రాజంపేట అసెంబ్లీ ఇన్చార్జ్ బత్యాల చెంగల్ రాయుడు దుయ్యపట్టారు. మంగళవారం ఆయన రాజంపేట బత్యాల భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. ముఖ్యంగా తన సొంత కంపెనీల ద్వారా నాసిరకం మద్యాన్ని తయారు చేయించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు. ఫలితంగా వందలాదిమంది ప్రజలు ఆ మద్యాన్ని సేవించి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో క్రిస్టియన్లకు క్రిస్మస్ కానుక ,హిందువులకు సంక్రాంతి కానుక, ముస్లింలకు రంజాన్ తోఫా లాంటి కార్యక్రమాలు పెడితే జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ఆ పథకాలన్నిటిని రద్దు చేయడంతో పేదలు సంతోషంగా పండుగ చేసుకోలేకపోయారని తెలిపారు. రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి పెద్ద శని అని ఆ శనీశ్వరుని తరిమికొట్టేందుకు ప్రతి ఒక్క ఓటరు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. కడప జిల్లా వారికి మాట ఇస్తే తప్పరని ఒక గుర్తింపు ఉందని తెలిపారు. అలాంటిది సీఎం జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత తన అనుచరులతో విచ్చలవిడిగా నాసిరకం మద్యాన్ని తయారు చేసి మాట తప్పాడని తెలిపారు. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓటు అడుగుతావని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

### -పిసిసి రాష్ట్రకార్యదర్శి చీకటి చార్లెస్.



కడప, చిన్న చౌక్, జనవరి -23-(తరణం విలేఖరి)-మంగళవారం కడపజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పిసిసి రాష్ట్రకార్యదర్శి చీకటి చార్లెస్ అధ్యక్షతన ఘనంగా జరుపుకున్నారు. అనంతరం చార్లెస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యకోసం అలుపెరగక కృషిచేసిన స్ఫూర్తి ప్రదాత, పోరుబాటలో పయనించినరూపశిల్పి సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు.మనదేశానికి ప్రత్యేకసైన్యం ఉండాలని ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించిభారత జాతీయసైన్యం ఏర్పాటుచేసి భారత జాతీయ సైన్యాధినేతగా స్వాతంత్ర్య పోరాటం చేశారన్నారు.సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణుప్రీతం రెడ్డి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ ఫార్వర్డ్ బ్లాక్ ను స్థాపించిపోరాట నాయకుడిగా, రాజకీయ వేత్తగా,జాతీయ వాదిగా,స్వాతంత్ర్య సముపార్జనకు నిర్విరామ కృషిచేశారన్నారు.యువతకు ఆయన చేసిన దిశానిర్దేశం దేశభవితకు మార్గదర్శనం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికవిభాగం రాష్ట్రఅధ్యక్షులు చెప్పలి పుల్లయ్య, మహిళావిభాగం రాష్ట్రఉపాధ్యక్షురాలు శ్యామలాదేవి, జిల్లాసెక్రెటరీ పి నాగరాణి, బీసీ చైర్మన్ కుల్లాయప్ప, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు మధు రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్దుల్ , హ్యూమన్ రైట్స్ జిల్లాఅధ్యక్షులు పాలగిరి శివ, ప్రసన్న, డబ్బు చంద్ర, రఫీక్, అఖిల్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పుట్టినరోజు సందర్భంగా సేవాకార్యక్రమాలు






కడప , చిన్న చౌక్, జనవరి -23-(తరణం విలేఖరి)-యువనాయకులు పేద,బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలుగుదేశంపార్టీ కడపనియోజకవర్గ మాజీఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు ఆలంఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి, దుర్గాప్రసాద్ లు,సింగిల్ విండో మాజీఅధ్యక్షులు మన్మోహన్ రెడ్డిల ఆధ్వర్యంలో కడపనగరంలోని ఆదరణ నిరాశ్రయుల వసతిగృహంనందు అల్ సిఫా మానసిక వికలాంగుల సేవాసంస్థ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అల్పాహారవిందును ఏర్పాటుచేసి అనంతరం మదరసాలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్రద్వారా ప్రజాసమస్యలు తెలుసుకుంటూ కుల, మతభేదాలు లేకుండా ప్రతిఒక్కరిని పలకరించుకుంటూపోతూ, రాష్ట్రంలో జరుగుతున్న పరిపాలన ప్రజలకు వివరిస్తూ, ప్రజలను చైతన్యపరుస్తూ దిగ్విజయంగా పాదయాత్ర పూర్తిచేసుకున్న మా యువనాయకులు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా సేవాకార్యక్రమాలు చేపట్టామని వారు తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయంఅన్నారు. నారా లోకేష్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారని, కాలువలు ఎల్ఈడి బల్బులు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. చంద్రబాబునాయుడు, లోకేష్ బాబుల సారథ్యంలో రాష్ట్రం నలుమూలల అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రానికి కావలసిన పరిశ్రమలు తీసుకురావడంలో తమకుసాటి ఎవరూ లేరన్నారు. పాదయాత్రలో సమయంలో లోకేష్ అలుపెరగకుండా మహిళలను, యువకులను, వృద్ధులను, విద్యార్థులను, నాయకులను కలుసుకుంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారన్నారు. ఈ పాదయాత్ర కుప్పంలో మొదలై విశాఖపట్నంవరకు ఎన్నిఅడ్డంకులు వచ్చినప్పటికీ, ఎన్ని కేసులు పెట్టినప్పటికీ లెక్కచేయకుండా తనదైన శైలిలో పాదయాత్ర విజయవంతం చేయడం ఆయనకే సాధ్యమైందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధికారప్రతినిధి ఆమూరి బాలదాసు, నగర్ ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, మామిళ్ళ శివ, జింక శ్రీనివాసులు, మురళీమోహన్ రెడ్డి, నాసర్ అలీ, పాలకొండ మాజీ చైర్మన్ ఓబుల్ రెడ్డి, మహిళ నాయకురాళ్లు స్వర్ణలత, మీనాక్షి, అమరావతి, శ్రీదేవి, దేవిలు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# టిడిపి బలోపేతం చేస్తూ ఎవరికీ అవకాశం ఇచ్చిన సహకరిస్తాం.

### అర్జె వెంకటేష్
### వైసిపికి మిగిలినది 2100 గంటలు మాత్రమే.
### టిడిపి ప్రభుత్వం రాగానే 5 వేల కోట్ల తో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం. అమర్నాథ్




మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి నియోజకవర్గం లో టిడిపి ని బలోపేతం చేస్తూ ఎవరికి అవకాశం ఇచ్చిన సహకరించి గెలిపించుకోవడం జరుగుతుందని రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి అర్జె వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు టిడిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశానికి ప్రముఖ పారిశ్రామిక వేత్త అమర్నాథ్, తెలుగురైతు రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి రాటకొండ మధుబాబు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రం లో వైసిపి ప్రభుత్వానికి మిగిలినది 2100 గంటలు మాత్రమే నన్నారు. మదనపల్లి పట్టణం అటు కర్ణాటక, ఇటు తమిళ నాడు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉండటం, ఉమ్మడి రాజధాని హైదరాబాద్ కు మెరుగైన సంబంధాలు కలిగి వున్నా ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రాష్ట్రం లో పరిశ్రమలు ఏర్పాటు చేయాలంటే తమకెంత అని అడుగుతున్నారని దింతో కొత్తవి రాక పోగా వున్నవి వెళ్లి పోతున్నాయని నిప్పులు చెరిగారు. టిడిపి ప్రభుత్వం రాగానే మదనపల్లి కి కొత్త పరిశ్రమలు తీసుకు వచ్చి వేలాది మంది యువత కి ఉపాధి కల్పిస్తామని ప్రకటించారు. అర్జె వెంకటేష్ మాట్లాడుతూ అమర్నాథ్ పార్టీ లో ఎలాంటి పదవి ఆశించకుండా ఎవరికి అవకాశం ఇచ్చిన వారి విజయానికి మద్దతుగా ఉంటామని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఈ నెల 27 న పీలేరు లో జరిగే చంద్రబాబు బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. రాటకొండ మధు బాబు మాట్లాడుతూ వైకాపా ప్రజా వ్యతిరేక పాలనను బంగాళ కాతం లో కలపడానికి అందరూ నడుం కట్టాలన్నారు. ఈ కార్యక్రమం లో రాయల్ ఘణి మరియు పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం.

### 120 యూనిట్ల రక్తం సేకరణ.
### అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి.



మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) లయన్స్ క్లబ్ ఆఫ్ మదనపల్లె ఆధ్వర్యంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ అప్పిన పల్లి భాస్కరాచారి తెలిపారు. మంగళవారం జరిగిన ఈ శిబిరం లో 120 యూనిట్ల రక్తం సేకరణ చేయడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా అప్పిన పల్లి భాస్కరాచారి మాట్లాడుతూ రక్త దానం చేయడం ద్వారా అనారోగ్యం, అత్యవసర పరిస్థితి, ఆపదలో వున్న వారికి పునర్జన్మ ప్రసాదించిన వారమవు తామన్నారు. రక్తదానం చేయడం పై అపోహలు అవసరం లేదని పేర్కొన్నారు. యువత ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్త దానం చేయాలని కోరారు. శిబిరం లో పాల్గొన్న రక్త దాతలకు ధన్యవాదాలు తెలిపారు. కళాశాల విద్యార్థులకు రక్తదానం చేయడం పట్ల అవగాహన, సేవాభావం, ప్రాణాపాయ, స్థితిలో ఉన్నవారిని కాపాడటం పై పై మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో పిఆర్ఓ లయన్ గౌతమ్ రెడ్డి, నాదెళ్ల ద్వారకనాథ్, డాక్టర్లు అమరావతి, సునీత, మల్లేశ్వరీ, డాక్టర్ చెన్నై, తులసిరామ్ నాయుడు, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ 41 వ జన్మదిన వేడుకలు

### రాష్ట్ర యువత నమ్మకం భరోసా నారా లోకేష్
### టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు




అన్నమయ్య జనవరి 23 (తరణం బ్యూరో) రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కంచుకోటగా పేరుగాంచిన మాజీ శ్రీసుగవాసి పాలకొండరాయుడు కుమారుడు శ్రీసుగవాసి ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో గాలివీడు రోడ్డు లోని టీడీపీ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు 41వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, మైనారిటీ నాయకుల నడుమ ప్రసాద్ బాబు భారీ కేకును కట్ చేసి వారికి తినిపించారు ఈ సందర్భంగా శ్రీసుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆంధ్ర" రాష్ట్రం నిరుద్యోగ యువతకు నమ్మకం భరోసా నారా లోకేష్ బాబేనన్నారు. 2024 లో ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయం చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి గా ప్రమాణస్వీకారం చేస్తారు అని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యుల తరఫున శ్రీనారా లోకేష్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మైనారిటీ నాయకులు మయాన ఇర్షాద్ ఖాన్, సుగవాసి శ్రీనివాసులు,లాయర్ సతీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఖాదర్ హుస్సేన్, ఖలీల్,మాజీ కౌన్సిలర్ సహదేవ,టీడీపీ నాయకులు మన్నేరు రామాంజనేయులు,టీడీపీ మైనారిటీ నాయకులు ఖాదర్ బాస్, రోటరీ ఫారూఖ్, భాష, లారీ భాష, అన్వర్, ముత్తుకూరు రఫీ, షఫీ,ఖాదరవలీ,బాబయ్య,నాగేంద్ర,రాజశేఖర్, అఫ్రోజ్, బడిశెట్టి రవి,కిషోర్,విశ్వనాథప్రసాద్, పాత రాయచోటి మస్తాన్,బండకింద మనోహర్, మ0డ్ల సతీష్ , కటారు శివ , రోబో, దుర్గ, కొట్టే ప్రవీణ్, సురేష్, ధనుంజయ్,చెన్నకృష్ణ నాయుడు,ధన,మురళి,భూపతి, రమంజులునాయుడు,జనార్థన్, రమణ, హబీబ్,మధు,వాకా వాసు,ముని,రామచంద్ర, రెడ్డయ్య,తదితరులు పాల్గొన్నారు

# ఛరిష్మా కలిగిన నాయకుడు నారా లోకేష్.

### టిడిపి సీనియర్ నాయకులు డ్యాన్స్ రెడ్డెన్న.



మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) ప్రస్తుత రాజకీయాల్లో ఛరిష్మా కలిగిన నాయకుడు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డ్యాన్స్ రెడ్డెన్న కితాబునిచ్చారు. మంగళవారం నారా లోకేష్ జన్మదిన పురస్కరించుకొని 1వ వార్డు నందు టిడిపి పట్టణ , మీడియా కో-ఆర్డినేటర్ యర్రబల్లి వెంకట్రమణా రెడ్డి, నాయి బ్రాహ్మణ సాధికార కమిటీ నాయకులు ప్రభాకర్ తదితరులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డ్యాన్స్ రెడ్డెన్న మాట్లాడుతూ తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాజకీయాల్లోకి ప్రవేశించిన నారా లోకేష్ అనతి కాలంలోనే ప్రజలు మన్ననలు అందు కున్నారన్నారు. అదేవిధంగా అధికార వైకాపా ఎన్ని అడ్డంకులు సృష్టించిన యువగళం పాదయాత్రలో దిగ్విజయంగా పూర్తి చేసి టిడిపి శ్రేణుల్లో సరికొత్త జోష్ తీసుకొచ్చారన్నారు. అదేవిధంగా నిన్న అయోధ్యలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రామ మందిరం మరియు బాల రాముడు ప్రాణ ప్రతిష్ట జరిగాయని,భవిష్యత్తులో ఆసీతారాముల ఆశీస్సులతో ఆయన రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించాలని, ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా త్వరలో జరుగబోయే శాసనసభ ఎన్నికల్లో సైకిల్ ప్రభంజనంలో వైకాపా తుడిచిపెట్టుకుపోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మురళీనాథ్ కు ఉత్తమ నేష సైంటిస్ట్ అవార్డు అవార్డు






కడప జనవరి 23 (తరణం విలేకరి)కడప జిల్లాలోని ప్రొద్దుటూరు లో ఇ. మురళీనాథ్ అసోసియేట్ ప్రొఫెసర్, హెడ్, వెటర్నరీ ఫిజియాలజీ విభాగం, కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ 'అధ్యాపకునికి ఉత్తమ నేష సైంటిస్ట్ అవార్డు వరించింది. 2023 విద్యా సంవత్సరానికి ఉత్తమ నేష సైంటిస్ట్ అవార్డు ఎంపిక జరిగింది. నేషనల్ఎన్విరాన్మెంటల్ సైన్స్ అకాడమీ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్ డా.. మురళీ నాథ్ ఆదివారం నాడు ఢిల్లీలో అవార్డు అందు కోవడం జరిగిందని విలేకరులసమావేశంలో తెలిపారు. నేష సైంటిస్ట్ అ అవార్డ్ 2023 ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అత్యంత గౌరవనీయమైన గౌరవాన్ని అందించడం సంతోషంగా ఉంది. నేషనల్ ఎన్విరాన్మెంటల్ సైన్స్ అకాడమీ హయ్యర్ ఎడ్యుకేషన్, రీసెర్చ్, ఇండియా ఎంచుకోవడం జరిగింది భారత ప్రభుత్వ నీతి ఆయోగ్ ఎన్ జి ఓ వారు భారతదేశం ఇంటర్నేషనల్ బెస్ట్ సైంటిస్ట్ అవార్డు 2023 లో స్థిరమైన అత్యుత్తమ పనితీరుకు గుర్తింపుగా అందుకుంటున్న ఇ. మురళీనాథ్ తెలిపారు. డీన్ డాక్టర్ డ ఉత్తమ అధ్యాపక టీచర్ అవార్డుకు ఎంపిక కావడం పై డైరెక్టర్ ప్రొఫెసర్, ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, పలువురు డీన్లు, హెచ్ఓడి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.. , ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం ఈ సందర్భంగా ఈ అత్యంత గౌరవనీయమైనగౌరవాన్ని అందించడం సంతోషంగా ఉంది అన్నారు.

# శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా 1992 కరసేవలో పాల్గొన్న యెస్.కృష్ణ కు ఘనంగా సన్మానం

శేరిలింగంపల్లి, జనవరి 23 (తరణం ప్రతినిధి):హన్వాడ మండలం ఇబ్రహీంబాద్ లో అయోధ్యలో బాలరాముని విగ్రహా ప్రాణ ప్రతిష్ఠ ప్రారంభోత్సవ వేడుకలను పురస్కరించుకుని రామలయాలంలో జరిగిన వేడుకలో భాగంగా మాజీ ఉప ప్రధాని లాలకృష్ణ అద్వానీ, మురళి మనోహర్ జోషి ఆధ్వర్యంలో 1992 లో జరిగిన కరసేవలో పాల్గొన్న ఎస్.కృష్ణ ఇబ్రహీంబాద్ గ్రామ నివాసి, గ్రామ పెద్దలు ఎస్.కృష్ణ దంపతులను ఘనంగా సన్మానించారు. అనంతరం అయోధ్య లో శ్రీ రామ మందిర ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ముఖ్యనాయకులు మాట్లాడుతూ..గత నెల రోజుల నుండి భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమంలు ఘనంగా నిర్వహించకున్నాము, అలాగే వందల ఏళ్ల నిరీక్షణకు నేటితో తెరపడిందని, ప్రధాని నరేంద్ర మోడీ సంకల్పంతోనే అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం పూర్తయిందని అన్నారు. యావత్తు దేశమంతా రామనామంతో పులకరిస్తుందని, దేశమంతా రామమయం అయిందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం రామరాజ్యం కానుందని అన్నారు. హిందువుల శతాబ్దాల కల నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాంరెడ్డి, కె.గోపాల్ రెడ్డి, కె.సుదర్శన్ రెడ్డి, ఎమ్.రాంరెడ్డి, వి.శ్రీహరి చారి, వి.సత్య చారి, కొత్త చెన్నారెడ్డి, వి.నారాయణ చారి (పెద్ద), పాలమూరు వెంకటయ్య, యాదయ్య, కావాలి వెంకట్



రాములు, వల్లూరి అంజిలయ్య ఎంపీటీసీ, కొత్త లక్ష్మీ, అంజిల్ రెడ్డి, బి.సి.నాయలు, పి.ఆనంతరెడ్డి, జి.చెన్న రెడ్డి, పి.నారాయణ రెడ్డి, పి.రెడ్డి, సర్పంచ్ నిరటి వసంత శ్రీనివాస్, ఉప సర్పంచ్, యెస్.రంగారెడ్డి, ఎమ్.వెంకటయ్య గుప్త, యెస్.బాల్ రెడ్డి, కె.జనార్ధన్ రెడ్డి, పూజారి రవి, వార్డ్ మెంబెర్లు, మహిళలు, గ్రామ వాసులు, స్థానిక నేతలు, భక్తులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిలెండర్లు పేలి, తృటిలో తప్పిన ప్రమాదం




శేరిలింగంపల్లి, జనవరి 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం వ్యాపారస్తుల నుండి సీజ్ చేసిన సిలిండర్లను పోలీసులు మాదాపూర్ పోలీస్ స్టేషన్ లో ఉంచారు. కాగా సోమవారం సాయంత్రం 7.30 సమయంలో నాలుగు చిన్న సిలెండర్లు ఒకేసారి లీక్ అవ్వడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బంది కి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. దీంతో పెను ప్రమాదం తప్పడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

# దేశం కోసమే నేతాజీ జీవితం అంకితం, నేతాజీ కన్నా కలలు అందరు కలిసి సాధించాలి

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జి జగదీష్ గౌడ్

శేరిలింగంపల్లి, జనవరి 23 (తరణం ప్రతినిధి):శేరిలింగంపల్లి నియోజకవర్గం నేతాజీ జయంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నేతాజీ సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని నల్లగండ్ల గ్రామంలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. నేతాజీ తన జీవితం అంత దేశం కోసం అంకితం చేశారని గుర్తుచేసుకున్నారు. నేతాజీ జీవితం దాదాపు అజ్ఞాతవాసం లాంటిదేనని, జీవితంలో ఎక్కువ భాగం ప్రవాసంలో ఉన్నారు అని అన్నారు. దేశం కోసం తన సర్వస్వం త్యాగం చేశాడని, ప్రపంచం మొత్తం నేడు భారత్ వైపు చూస్తోందన్న, నేతాజీ కన్నా కలలు అందరు కలిసి వాటిని సాధించాలని, నేతాజీ సుభాష్ చంద్రబోస్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. తద్వారా ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని వ్యాప్తి చేయవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీ కృష్ణ యూత్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బలరాజ్ యాదవ్, గౌరవ అధ్యక్షులు మల్లికార్జున్



యాదవ్, యాదగిరి, శివ గౌడ్, విజేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు ముదిరాజ్, ప్రవీణ్ ముదిరాజ్, బాలకృష్ణ, జగదీశ్, వెంకటేష్ ముదిరాజ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు..

# గురుకులాల చదువు ద్వారానే గుర్తింపు ప్రముఖ పార్మ డైరెక్టర్ పెంచాల సత్యనారాయణ రావు




ఖానాపూర్ జనవరి 23(తరణం బ్యూరో) ప్రభుత్వ గురుకులాల చదువుతోనే గుర్తింపు లభించి ఈ స్థాయిలో నిలిపింది చదివేనని చదువును కసిగా చదవాలని విద్యార్థులకు ప్రముఖ ఫార్మా డైరెక్టర్ పెంచాల సత్యనారాయణరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్లో కంప్యూటర్స్ తమ సంస్థ ద్వారా ఉచితంగా అందజేశారు నేడు విద్యార్థులకు కంప్యూటర్ కంపల్సరీ అయిందని దీని గుర్తెరిగి తమ సర్థ ద్వారా పలు పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నామన్నారు మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలోకంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవంచేశారు జిల్లా పరిషత్ బాలి కల హై స్కూల్ లొ సిమ్సన్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్. డాక్టర్ పెంచాలా ఆర్థిక సహాయంతో ఆర్థిక సంవత్సరం సి ఎస్ ఆర్ 2023-24 లో భాగంగా నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ చే 10 కంప్యూటర్లు 10 టేబుళ్లు, 20 కుర్చీలు, 1 టీవీ , బహుకరించారు ఈ కార్యక్రమములో సత్యనారాయణరావు తో పాటు నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ అధినేత దంతూరి సురేష్ కుమార్ తోపే రాధకృష్ణాడైరెక్టర్ తురి హెచ్.ఆర్ సర్వీసెస్, కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తాండ్ర కర్ణాకర్ రావు మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్నం రాజురాసత్యం షబ్బీర్ భాష పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ లక్ష్మి ఎంఈఓ మధుసూదన్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సంధ్యారాణి విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గున్నారు. అనంతరం పాఠశాల సిబ్బంది సీం సన్స్ ఫార్మా డైరెక్టర్ సత్యనారాయణ రావు తో పాటు నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపెర్మెంట్ సొసైటీ దాతల్ని ఘనంగా సన్మానించారు పాఠశాల విద్యార్థిని విన్యాసాలు ఆకట్టుకున్నాయి

# హాషీష్ ఆయిల్ స్మగ్లింగ్ రాకెట్ ఛేదించిన పోలీసులు, ముగ్గురు డ్రగ్ పెడ్లర్లు స్వాధీనం

## రెండు లీటర్ హాషీష్ ఆయిల్, నెట్ క్యాష్ పన్నెండు వందలు, పల్సర్ బైక్ స్వాధీనం



శేరిలింగంపల్లి, జనవరి 23 (తరణం ప్రతినిధి):సైబరాబాద్ పరిధిలో మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్.ఓ.టి), బాలానగర్ టీమ్, సనత్ నగర్ పోలీసులతో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, అంపిలి బాలరాజు, శ్రీకాకుళం, ఏ.పి,మాడుగుల సతీష్, సత్యబాబు, అనే ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. ఓల్డ్ బోయినపల్లి, హైదరాబాద్. బ్యాగరి నగేష్, సిక్కు గ్రామం, బోయిన్‌పల్లి, హైదరాబాద్‌లో నిషిద్ధ డ్రగ్స్ అంటే హాషీష్ ఆయిల్‌ను ఏ.పి.లోని నర్సీపట్నం నుండి సేకరించి హైదరాబాద్, చుట్టుపక్కల ఉన్న అవసరమైన వినియోగదారులకు విక్రయించేవారు. వారి వద్ద నుంచి రెండు లీటర్ల హాషీష్ ఆయిల్, రెండు పాలిథిన్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు. సీఆర్ నెంబర్.53/2024 అండర్ సెక్షన్ 8 (సి) ఆర్/డబ్ల్యు 20 (బి) (సి) సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎన్.డి.పి.ఎస్ చట్టం, సి.వై.బినిందితుల వివరాలుఅంపిల్ బాలరాజు తండ్రి పేరు అంపిలి స్వామి వయసు 29 మెస్త్రీ పని చేస్తూ ఇంటి.నెంబర్ 11-5-231/2/ఏ భవాని నగర్ మూసాపేట, గురద్వార్ కొత్తూర్ మండలం, శ్రీకాకుళం జిల్లా, పెద్దలెర్. మాడుగుల సతీష్ సత్తిబాబు తండ్రి పేరు సంతోష్ వయసు 24 మేతరి సీసీ కెమెరా టెక్నీషియన్ గంగపుత్ర కాలనీ మహంకాళి అమ్మ టెంపుల్ బోయిన్పల్లి హైదరాబాద్, పెద్దలెర్ 8341283528 బ్యాగరి నగేష్ తండ్రి పేరు బగరి కృష్ణ, వయస్సు 28 సంవత్సరాలు, కులం, మేథారి, వృత్తి వుడ్ కార్వింగ్ వర్క్, ఇంటి నెంబర్ 2-6-67, గురుద్వారా సమీపంలో, సిక్కు గ్రామం, బోయిన్‌పల్లి, హైదరాబాద్. (పెడ్లర్)వందలం నాగరాజు తండ్రి పేరు బలరాం వయస్సు 21 ఎస్టి భగత్, వృత్తి వ్యవసాయం గ్రామము వనజాజుల, లోతుగూడ జంక్షన్, చింతపల్లి పోస్ట్, మండల్ విశాఖపట్నం,ఏపీ.స్వాధీనం చేసుకున్న మెటీరియల్‌హాషీష్ ఆయిల్ రెండు లీటర్లు. 1.9 లీటర్లు వదులుగా, 20 చిన్న పెట్టెలు, ఒక్కొక్కటి ఐదు ఎమ్ ఎల్ కలిగి ఉంటుంది, నగదు పనేండు వందలు, మొబైల్ ఫోన్లు, పల్సర్ బైక్ బీఆర్ నెంబర్ %ూ 10 జుఖీ% 5208, ఖాళీ చిన్న పెట్టెలు -72సిరంజి (చిన్న పెట్టెలను నింపడానికి ఉపయోగిస్తారు)016, మొత్తం విలువ (పన్నెండు లక్షలు, ఫిబ్రవరి-2022 నెలలో, నిందితుడు అంప్లిలి బాలరాజును అరెస్టు చేశారు.నిందితులు జల్సాలకు అలవాటు పది సులభంగా డబ్బు సంపాదించే మార్గాన్ని ఎన్నుకున్నారు. నిందతలనిమేడ్చల్ ఎస్ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, ఎస్ఓటీ మేడ్చల్ ఏడీసీపీ శోబన్ కుమార్, బాలానగర్ ఏసీపీ ఎ.గంగారాం, బాలానగర్ జోన్ ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్.శ్యాం సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో అరెస్టులు జరిగాయి, ఎ.పురేందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సనత్‌నగర్ పీఎస్, ఎస్ ఓ టి బాలానగర్ జోన్ బృందం కలిసి అదుపులోకి తీసుకున్నారు.సలహాజిగంజాయి, వీడ్ ఆయిల్ సరఫరాదారులకు సంబంధించిన ఏదైనా సమాచారాన్ని డయల్ 100 ద్వారా, సైబరాబాద్ ఎన్‌డిపిఎస్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెల్ 7901105423 ద్వారా, సైబరాబాద్ వాట్సాప్ నంబర్ 9490617444 ద్వారా విద్యార్థులు, పౌరులు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్ డి పి ఎస్ కి సంబంధించిన ఏదైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయండి తక్షణమే. వారి గుర్తింపు గోప్యంగా ఉంచుతాము అని.డి వ్కె.పోలీస్ కమీషనర్,బాలానగర్ జోన్, సైబరాబాద్ వారు తెలియజేసారు.

# క్రీడల్లో యువత దేశానికి ఆదర్శం కావాలి కేతావత్ అభినవ్ సర్దార్



ఖానాపూర్ జనవరి 22 (తరణం బ్యూరో)క్రీడల్లో యువత దేశానికి ఆదర్శం కావాలని బిజెపి రాష్ట్ర నాయకులు సినీ నటులు సర్దార్ తేజవత్ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని తెలంగాణ మినీ స్టేడియం లో జైశ్రీరామ్ టోర్నమెంట్ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా పోటీలు జరుగుతున్నాయి ఈ కార్యక్రమానికి విజేతలకు ముఖ్యఅతిథిగా సర్దార్ పాల్గొన్నారు క్రీడల్లో గెలుపొందిన విన్నర్ 20వేల నగదు 10 వేల నగదు చొప్పున అభినవ ఫౌండేషన్ తరపున సొంతంగా విన్నర్ శాంతినగర్ రన్నర్ ఇంద్ర నగర్ లకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో మెమెంటోలను బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ అంక%శీ% మహేందర్ బహూకరించారు గెలుపోటములు సహజమని క్రీడలతో ఆరోగ్యంతో పాటు పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవచ్చని తేజావత్ యువతకు విద్యాపరంగా ప్రాథమిక స్థాయి నుండి డిగ్రీ వరకు సహకారాన్ని అందిస్తామన్నారు అదిలాబాద్ జిల్లా రాష్ట్రంలో వెనుకబడిందని దీనికికారణం నిర్లక్ష్యం, ప్రణాళికలులేకపోవడం వల్లే అని అన్నారు జిల్లాలో అనేక వనరులు ఉన్నాయని అలాగే వ్యవసాయం పరంగా పుష్కలంగా వరి పత్తి తో పాటు కూరగాయలు సాగు అదికంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో 12 జట్లు క్రీడల్లో పాల్గొన్నారు ఇందులో నాయకులు గోపాల్ రెడ్డి బిజెపి ఇంచార్జ్ అంకం మహేందర్ సుధాకర్ క్రీడాకారుల తదితరులు పాలొన్నారు

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 జయంతి

రాజంపేట.జనవరి.23 (తరుణం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వతంత్ర పోరాటంలో అలుపెరగని పోరాటం చేశారని యావత్ యువతకు వారు స్ఫూర్తిదాయకమని ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించి స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప మేధావి అని అన్నారు. నాకు మీరు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తానని పిలుపునిచ్చిన గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం నేడు పరాక్రమ దివస్ గా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి జెకె నాగరాజు , పార్లమెంటు నాయకులు తోట నగేష్, పట్టణ బిజెపి రైల్వే కూడా




అసెంబ్లీ కో కన్వీనర్ గాదెల శ్రీనివాసులు, కార్యదర్శి పి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి .సూర్యచంద్ర, బిజెపి మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి.

## జంగుబాయి దేవతను దర్శించుకున్న పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు



ఖానాపూర్ జనవరి 23(తరణం బ్యూరో)ఆసిఫాబాద్ జిల్లా కేరామెరి మండలంలోనీ కోట పరందోలి గ్రామంలో కొలువు దిరిన జంగుబాయి దేవతను పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ. సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరు కాపాడి భావితరాలకు అందించాలన్నారు. ప్రభుత్వం తరపున జంగుబాయి ఆలయంలో రోడ్డు,నీటి, కరెంటు, సౌకర్యాలు కల్పిస్తామన్నారు గిరిజనుల ఆరాధ్య దైవం జంగు బాయ్ దేవత అన్నారు

# రాహుల్ యాత్రకు అడ్డంకులు సరికాదు..

## నిర్మల్ లో కాంగ్రెస అధ్యక్షులు శ్రీహరి రావు



నిర్మల్ జనవరి 23(తరణం బ్యూరో)అస్సాంలో ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ పాదయాత్రను బీజేపీ నాయకులు అడ్డుకోవడంపై నిర్మల్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం నిరసన చేపట్టారు. స్థానిక గాంధీ పార్క్ లోని బాపూజీ విగ్రహం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ గాంధీ పై జరిగిన దాడిని, ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడిగా భావిస్తున్నట్టు అన్నారు. ఇలాంటి దాడులు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాహుల్ యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడం, గుడి సందర్శనకు అనుమతి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ధోరణి సరికాదన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా ప్రజలకు అండగా, పేదలకు న్యాయం జరగాలన్న లక్ష్యంతో రాహుల్ తలపెట్టిన యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేసారు.

# మస్కాపూర్ స్కూల్లోకంప్యూటర్ల బహుకరణ




ఖానాపూర్ జనవరి 23(తరణం బ్యూరో)ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ స్కూల్ లో సిమ్సన్ ఫార్మా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణరావు ఆర్థిక సహాయంతో కంప్యూటర్లు బహుకరించారు విద్యార్థులు కంప్యూటర్లు ఉపయోగించు ఉపయోగించుకొని మెలకువతో నాణ్యమైన విద్యను అభ్యసించాలని కోరారు నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 10 కంప్యూటర్లు 10 టేబుళ్లు, 20 కుర్చీలు, 1 టీవీ లను ఉచితంగా అందించారు మంగళవారం నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంపవర్మెంట్ సొసైటీ సంస్థ అధినేత దంతూరి సురేష్ కుమార్ తోపే రాధకృష్ణా డైరెక్టర్దంతురి హెచ్.ఆర్ సర్వీసెస్ కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ తాండ్ర కర్ణాకర్ రావు సర్పంచ్ మహేందర్ ఎంపిటిసి స్వప్న గజేందర్ ఉపసర్పంచ్ సాగర్ మాజీ కోఆప్షన్ సభ్యులు మాజిద్ పాఠశాల చైర్మన్ కిషన్ ప్రధాన ఉపాధ్యాయులు నరేందర్ సిబ్బంది .విద్యార్థులుతదితరులు పాల్గున్నారు.

# ప్రభుత్వ నిధులు మంజూరు కోసం పోరాడినందుకు కుప్పాల వెంకటసుబ్బయ్య కు ఘన సన్మానం

సిద్ధవటం జనవరి 23(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) రాష్ట్ర ప్రభుత్వం నుంచి పంచాయతీలకు రావాల్సిన నిధుల కోసం ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం మరియు పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో ధర్నా విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వం 900 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి అందులో భాగంగా ధర్నా పాల్గొని నిధులు రావడానికి కృషి చేసినందుకుగాను సిద్ధవటం మండలం బొగ్గుడివారిపల్లె మాజీ సర్పంచ్, కడప జిల్లా తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్యకు విజయవాడ లో పంచాయతీ రాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వై.వి.బి.రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు లు పూలమాలలు వేసి శాలువతో సత్కరించినట్లు కుప్పాల వెంకటసుబ్బయ్య తెలిపారు కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని సర్పంచులు పడుతున్న ఇబ్బందుల పైన, రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను విద్యుత్ బకాయిల పేరుతో దొంగలించడం పైన , జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల పైన ,సర్పంచుల అధికారాలను తీసివేయడం గురించి ,గ్రామ సచివాలయాలు, వాలంటీర్ల ద్వారా సర్పంచుల హక్కులు ,అధికారాలు, నిధులు, విధులు బాధ్యతలను హైజాక్ చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేసి పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం జరిగిందన్నారు ఈ మేరకు ధర్నాలు నిర్వహించడం జరిగిందని అన్నారు అందులో భాగంగా ధర్నా లో చురుగ్గా పాల్గొనందుకు సన్మానం చేశారని తెలిపారు




కార్యక్రమంలో కడప జిల్లా మునిరెడ్డి, చిత్తూరు జిల్లా సింగంశెట్టి సుబ్బరామయ్య,కర్నూలు జిల్లా ప్రతాపరెడ్డి, కృష్ణా జిల్లా మచిలీపట్నం జనసేన పార్టీ నేత గల్లా త్రిమూర్తి మరియు పంచాయతీ రాజ్ చాంబర్ కమిటీలు పాల్గొన్నారు

# 28 న చంద్రబాబు సభను విజయవంతం చేద్దాం...

నెల్లూరు జనవరి 23(తరణం బ్యూరో )నెల్లూరు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన నెల్లూరు పార్లమెంట్ టిడిపి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, పొంగూరు నారాయణ,జోన్ నాలుగు వ ఇంఛార్జి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ..28 న రా.. కదలిరా కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోవూరుకు రానున్నారని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గ ఇన్చార్జిలకు సూచించారు. అనంతరం కుటుంబ సాధికార సారథులు నియామకాల పై, ఓటర్ వెరిఫికేషన్ పై ఇంఛార్జి లకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కావలి, కోవూరు నియోజకవర్గ ఇంఛార్జి లు మాలేపాటి సుబ్బానాయుడు, పోలం రెడ్డి దినేష్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు తాళ్లపాక రమేష్ రెడ్డి, కంభం విజయరామిరెడ్డి, మాజీ శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్ర, బుదాటి రాధాకృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, టీడీపి ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు బొమ్మీ సురేంద్ర యాదవ్, ఆత్మకూరు, నెల్లూరు రూరల్ నియోజక వర్గాల పరిశీలకులు బుల్లెట్ రమణ, రాచమల్లు శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్



తాళ్లపాక అనురాధ, మాజీ ఆప్కాప్ చైర్మన్ కొండూరు పాల్సెట్టి, ఎమ్మెల్సి కాండిడేట్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జెన్నీ రమణయ్య, దావా పెంచల్ రావు, పమిడి రవికుమార్ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, దొడ్డపునేని రాజా నాయుడు, బొబ్బూరి వెంగళరావు, టీడీపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ జన్మదినం సందర్బంగా గంగమ్మ కు ప్రత్యేక పూజలు.

## టిడిపి బిసి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య.

మదనపల్లె జనవరి 23, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :యువగళం సారథి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్బంగా మదనపల్లి మండలం కనుమలో గంగమ్మ ఆలయం లో ప్రత్యేకంగా పూజలు చేయంచడం జరిగిందని టిడిపి బిసి సెల్ మదనపల్లి నియోజకవర్గం అధ్యక్షులు ముసలి కుంట నాగయ్య తెలిపారు. మంగళవారం మాజీ టిడిపి బిసి సెల్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి భాస్కర్ తో కలసి అమ్మవారి ని దర్శించు కోవడం జరిగిందన్నారు. ఈ సందర్బంగా నాగయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో యువత ను అత్యంత ప్రభావితం చేస్తు, యువ గళం పాదయాత్ర చేసి తెలుగుదేశం పార్టీ లో అన్ని వర్గాలను కలుపు కొని ప్రజలకు పార్టీ పై సంపూర్ణ విశ్వాసం కలిగించారని చెప్పారు. తండ్రి కి తగిన తనయుడు గా చెరగని ముద్ర వేసుకొని, పార్టీ ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి అధికార పార్టీ ప్రజా వ్యతిరేక విధానలను ఎండగడుతూ ప్రజల్లో, పార్టీ శ్రేణుల్లో ఉత్సహం నింపుతున్నారని వెల్లడించారు. అయన కు భగవంతుడు నిన్ను



నూరేళ్లు ఆయు రారోగ్యాలను ప్రసాదించి మరిన్ని ఉన్నత పదవులు అలంకరించే విధంగా ఆశీర్వదించాలని కోరారు.

# మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం

## వైయస్సార్ ఆసరా 4వ విడత నగదు జమ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి




నెల్లూరు జనవరి 23(తరణం బ్యూరో )రాష్ట్ర చరిత్రలోనే ఇచ్చిన మాటకు కట్టుబడి వైయస్సార్ ఆసరా రుణమాఫీ నగదును నాలుగు విడతలు విజయవంతంగా విడుదల చేసి, మహిళలకు ఇచ్చిన ప్రధాన హామీని సంపూర్ణంగా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కిందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు కాకాణి గోవర్ధన రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 ఏప్రిల్ 11 నాటికి 7.98 లక్షల మహిళా సంఘాలలోని 78.94 లక్షల అక్క చెల్లెమ్మలు చెల్లించాల్సిన 25,571 కోట్ల రుణ మొత్తాన్ని నాలుగు విడతల్లో చెల్లిస్తానని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి, చెప్పిన మాట ప్రకారం నాలుగు విడతలు నిధులు విడుదల చేసి మాట నిలబెట్టుకున్నారని మంత్రి చెప్పారు. ఈ మేరకు జిల్లాలో నాలుగవ విడత వైయస్సార్ ఆసరా నగదును 329846 మంది పొదుపు సభ్యులకు




రూ. 270.54 కోట్లను సీఎం విడుదల చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు జిల్లాలో నాలుగు విడతల్లో 34443 పొదుపు సంఘాల్లోని 329846 మంది మహిళలకు 1074.39 కోట్లను జమ చేసినట్లు చెప్పారు. ఎవరి ప్రమేయం లేకుండా, ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా నేరుగా మహిళల ఖాతాల్లోనే ఈ నగదును జమ చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద మొత్తంలో ఒక పథకానికి నిధులు కేటాయించడం గతంలో ఎన్నడూ లేదన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారని, మహిళలు బాగుంటే ఆ కుటుంబాలు కూడా ఆనందంగా ఉంటాయని భావించి అనేక సంక్షేమ పథకాలను మహిళ పేరుతో అమలు చేస్తున్నట్లు చెప్పారు. రిలయన్స్, అమూల్ వంటి అనేక సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకొని మహిళలను భాగస్వామ్యం చేస్తూ ఆర్థిక పురోగమనానికి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మహిళలందరూ ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకుని విభిన్న తరహా జీవనోపాధులు ఎంచుకుని ఆర్థిక సుస్థిరత సాధించాలన్నారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ స్రవంతి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, డి ఆర్ డి ఎ, మెప్మా పీడీలు సాంబశివారెడ్డి, రవీంద్ర, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# "వైఎస్ఆర్ ఆసరా"తో పొదుపు సంఘాల.. మహిళలకు బాసట...

### ....జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్





అన్నమయ్య జనవరి 23 (తరుణ బ్యూరో)రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ ఆసరా" పథకం.. లక్షలాది మంది స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాలకు బాసటగా నిలిచిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండ బహిరంగ సభ లో 4వ విడత "వైఎస్సార్ ఆసరా" పథకం ఆర్థిక సాయం మొత్తాన్ని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ల్యాప్ టాప్ బటన్ నొక్కి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం.. 11.ఎప్రిల్ .2019 నాటికి పొదుపు సంఘాల మహిళలు బ్యాంకుల్లో బకాయి పడిన రుణ మొత్తాన్ని.. "వైఎస్ఆర్ ఆసరా" పథకం ద్వారా... ప్రభుత్వమే 4 విడతలుగా వారి పొదుపు సంఘాల ఖాతాలకు జమ చేసే 4వ విడత ఆర్థిక సహాయాన్ని ఈ రోజు విడుదల చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం.. 4వ విడత "వైఎస్ఆర్ ఆసరా" పథకం ద్వారా జిల్లాలోని 24,948 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2,34,520 మంది మహిళలకు మంజూరైన రూ.223.11 కోట్ల మెగా చెక్కును.. జిల్లా జాయింట్ కలెక్టర్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మహిళలు ఆర్థిక స్వావలంభన దిశగా అడుగులు వేయలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. "వైఎస్ఆర్ ఆసరా" ద్వారా అందించే ఆర్థిక సాయం స్వయం సహాయక సంఘాల మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతోందని, ఈ సాయం పొదుపు సంఘాల మహిళల జీవనోపాధికి బాటలు వేసి.. వారి ఆర్థిక ప్రగతికి ఆసరాగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పి డి డిఆర్ డిఎ సత్యనారాయణ, మహిళా సంఘాల లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం సానుకూల స్పందన హర్షణీయం...

### పరిష్కారం చూపిన సీఎం జగన్ కు కృతజ్ఞతలు...

### ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



అన్నమయ్య జనవరి 23( తరణం బ్యూరో) అంగన్వాడీల సమస్యలపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవతో పరిష్కారం చూపడం పట్ల వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో రాజకీయ భవిష్యత్తు లేదన్న కొన్ని రాజకీయ పార్టీలు అంగన్వాడి ఉద్యోగులను సిబ్బందిని రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వారికి అవకాశం ఇవ్వరాదని శ్రీకాంత్ రెడ్డి కోరారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారాణికి ప్రభుత్వం అందించిన సహకారాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. జగన్ ప్రభుత్వమెప్పుడూ సామాన్యుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఏ ఒక్క వర్గానికి వ్యతిరేకంగా ఉండదన్నారు. అంగన్వాడీలు వారు అడిగిన కోర్కెలను నెరవేర్చుటకు ప్రభుత్వం అంగీకారం తెలపడం హర్షదాయకమన్నారు. గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలపై గుర్రాలతో తొక్కించి ఇష్టానుసారంగా ప్రవర్తించిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆర్థిక కారణాల దృష్ట్యా వారి సమస్యల పరిష్కార నిర్ణయంపై కొంత సమయం పట్టిందన్నారు. ప్రతి అంగన్వాడీ వర్కర్, ఆయాలకు మంచి జరగాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పోషణను విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్న వారికి సమ్మె విరమణ చెంపపెట్టులాంటి దన్నారు.ఈ ప్రభుత్వం మంచి తనానికి నిదర్శమనంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం శాంతి యుతంగానే ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవచూపిన సీఎం జగన్, మంత్రి బొత్స సత్యనారాయణ, యూనియన్ నాయకులకు శ్రీకాంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అంగన్వాడీలలో చిన్నారులు, గర్భవతులకు మెరుగైన సేవలను అందివ్వాలని కోరారు. రాజకీయ కుతంత్రాలకు తావివ్వకుండా అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేయాలని శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

# పంచాయతీల్లో పారిశుధ్య సిబ్బందికి నెలల తరబడి పేరుకుపోయిన వేతన బకాయిలు

### 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి చెల్లించాలని డిపిఓ ప్రభాకర్ రెడ్డి వినతి

### ఏఐటీయూసీ

### నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న చిన్న పంచాయతీలు



కడప జనవరి 23(తరణంవిలేకరి)జిల్లాలోని గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య పనులు చేస్తున్న జగనన్న 'క్లాప్ మిత్ర'లకు నెలల తరబడి వేతనాలు అందడంలేదని కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 ఆర్థిక సంఘం నిధులనుంచైనా చెల్లించాలని మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పంచాయతీ అధికారి ఛాంబర్ లో ప్రభాకర్ రెడ్డి స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ (ఏఐటియుసి) గౌరవాధ్యక్షులుకేసి.బాదుల్లా, యూనియన్ నాయకులు ఆనందరావు, కల్యాణ్ లు వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను తన ఖాతాలకు మళ్లించుకోవడంతో పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, నిధులు అందుబాటులో వున్న పంచాయతీల్లో కొంతమేర వేతన బకాయిలు చెల్లించినప్పటికీ అత్యధిక పంచాయతీల్లో ఆరు నుంచి పది నెలల వరకు వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు.జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకం కింద గ్రామ పంచాయతీల్లో పరిశుభ్రత, ప్రజారోగ్యం కోసం కృషి చేస్తున్న 'క్లాప్ మిత్ర'ల పరిస్థితి దయనీయంగా మారిందిన్నారు .గొర్రె తోక బెత్తెడు అన్న చందంగా మూడేళ్ల నుంచి నెలకు రూ.6 వేల వేతనంతో పనిచేస్తున్నారని అయినప్పటికీ వీరికి ప్రభుత్వం సకాలంలో వేతనాలు చెల్లించక పోవడంతో కష్టతరమవుతున్నదని ఇచ్చే అరకొర వేతనాలు సైతం నెలల తరబడి అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా వుంటున్నదని క్లాప్ మిత్రలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వేతన బకాయిల చెల్లింపు కోసం ఆందోళనలు చేసినా ప్రభుత్వం స్పందించడంలేదని జిల్లాలో కొన్ని మండలాల్లో నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో క్లాప్ మిత్రలు పారిశుధ్య పనులు చేసేందుకు ఆసక్తి చూపడం లేదని, కొందరు కార్మికులు ఇప్పటికే ప్రత్యామ్నాయ పనులను వెతుక్కుంటున్నారని తెలిపారు.

# వైయస్సార్ ఆసరా నాలుగో విడత రుణమాఫీ

### ఏపిఎం రాధా



నెల్లూరు జనవరి 23(తరణం బ్యూరో )సైదాపురం మండలం వెలుగు కార్యాలయంలో మంగళవారం నాలుగో విడత వైయస్సార్ రుణమాఫీ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ రాధా మాట్లాడుతూ.. మండలంలోని 746 పొదుపు సంఘాలకు గాను ఐదు కోట్ల 23 లక్షల రూపాయలు జమ కావడం జరిగిందని,వీరికి ఈనెల 23న వైఎస్ఆర్సిపి వెంకటగిరి ఇంచార్జ్ నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా అర్హులకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో శివకుమార్,సర్పంచ్ శారద, పొదుపు సంఘాల మహిళలు, వివోఏలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదం

### బద్వేలు ఎం వి ఐ శేఖర్ రావు అర్బన్ సీఐ యుగంధర్




బద్వేలు జనవరి 23 తరణం ప్రతినిధి యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి బద్వేల్ పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల నందు 35వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు వేడుకల్లో భాగంగా మంగళవారం యువశక్తి ద్వారా సామాజిక మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి శేఖర్ రావు, బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట సాయి కృష్ణ విచ్చేసి విద్యార్థి విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాలను వేగంగా నడపడం ప్రమాదకరమని తెలిపారు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడుపుతే ప్రమాదాలు జరగవు అని తెలిపారు వాహనాలలో ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు రహదారి పక్కన ఏర్పాటు చేసిన సూచికలను గమనించాలని సూచించారు,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగాడ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని అన్నారు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు వాహనాలలో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, విద్యార్థి విద్యార్థినీలు తదుపరులు పాల్గొన్నారు

# చమర్తి ఆధ్వర్యంలో అట్టహాసంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

### మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన





రాజంపేట.జనవరి.23 (తరణం ప్రతినిధి) టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలు టిడిపి రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మంగళవారం అట్టహాసంగా నిర్వహించబడ్డాయి. అభిమానులు కార్యకర్తల మధ్యన కేకు కోసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరంలో సుమారు 300 మంది దాతలు పాల్గొని రక్తదానం చేశారు. కార్యకర్తలు, అభిమానులు, నియోజకవర్గ ప్రజలకు ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ లోకేష్ బాబు విద్యావంతుడు, ధైర్యవంతుడు, విజన్ ఉన్న నాయకుడు అని కొనియాడారు. తండ్రికి తగ్గ తనయుడిగా ప్రజా సమస్యలపై పోరాడటంలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. ఓవైపు ప్రజా సమస్యలపై పోరాడుతూనే మరోవైపు అధికార పార్టీ చేయబడుతున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఎదిరిస్తూ ప్రజల పక్షాన నిలబడిన ధీటైన నాయకుడు లోకేష్ అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆశా కిరణం, భవిష్యత్తు నాయకుడు లోకేష్ బాబే నని తెలియజేశారు. 2024 జరగబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రం ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుని చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్ని ఉచిత హామీలు ఇచ్చిన ప్రజలు నమ్మరని అన్నారు. ఆయన ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం




రాజంపేట.జనవరి.23 (తరణం ప్రతినిధి)క్యాట్ ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ ఆకేపాటి సుధాకర్ రెడ్డి తెలియజేశారు. జాతీయస్థాయిలో నిర్వహించిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ -2 పరీక్షలో ఆర్ఎస్ రోడ్డులో గల శ్రీ చైతన్య పాఠశాలలోనూ 179 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, వీరులో పదిమంది విద్యార్థులు నగదు బహుమతి, మిగిలిన విద్యార్థులు బంగారు పతకాలు, సర్టిఫికెట్లు అందుకున్నట్లు సుధాకర్ రెడ్డి వివరించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రమణయ్య, జోనల్ కోఆర్డినేటర్ కుటుంబరావు,అకడమిక్ డీన్ వెంకటసుబ్బయ్య, సి బ్యాచ్ ఇన్చార్జి శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ అనూష, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి కస్తూరి భాయి, ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

**-సెక్టోరల్ అధికారులే జిల్లా యంత్రాంగానికి కళ్ళు.. చెవులు**

**-నిజాయితీగా, నిష్పక్షపాతంగా తమ విధులను నిర్వర్తించండి**

**-ప్రతి ఒక్కరూ ఎన్నికల కమీషన్ నిబంధనలు తప్పక పాటించాలి**

**-జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ వి.విజయ్ రామరాజు**






కడప, జనవరి 23 (తరణం బ్యూరో): రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు. రానున్న సాధారణ ఎన్నికలు -2024 పురస్కరించుకుని మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని సభాభవన్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సూర్య ప్రవీణ్ చంద్, ఏఎస్పి తుషార్ డుడి, అసిస్టెంట్ కలెక్టర్ భరద్వాజ్, డీఆర్వో గంగాధర్ గౌడ్ .. లతో కలిసి.. రిటర్నింగ్ అధికారులు, ఈఆర్వోలు, నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రాల పరిశీలన మొదలుకొని పోలింగ్ ప్రక్రియ ముగిసి.. ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచే వరకు సెక్టోరల్ అధికారులు కీలక బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్దేశించిన విదులను సమర్థవంతంగా నిర్వర్తించి ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క సెక్టోరల్ అధికారి తమకు అప్పగించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో విధులను తు. చ తప్పకుండా నిర్వర్తించాల్సి ఉంటుందన్నారు. నిర్దేశించిన విధులను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి, జిల్లా యంత్రాంగానికి తప్పనిసరిగా తెలియచేయాలన్నారు. సెక్టోరల్ అధికారులు చేయవలసిన విధులునార్మల్, క్రిటికల్, వల్నరబిలిటి, సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెంటనే తమకు రిపోర్టు పంపాలితమకు అప్పగించిన అన్ని పోలింగ్ కేంద్రాలను ముందుగానే సందర్శించి ఎన్నికల ప్రక్రియకు కావాల్సిన పోలింగ్ కేంద్రాలహొవద్ద ర్యాంపు,ఫర్నిచర్, వీల్ చైర్స్, విద్యుత్, త్రాగునీరు, మరుగుదొడ్లు,అప్రోచ్ రోడ్లు, వెబ్ క్యాస్టింగ్ చేయుటకు అవసరమైన విద్యుత్హొఇంటర్నెట్,సెల్ నెట్వర్క్ సిగ్నల్ సౌకర్యాలు ఉన్నాయా లేవా అని పరిశీలించి రిపోర్టును తమకు హొఅందజేయాలిమోడల్ కోడ్ ఆఫ్ కాండక్టు ( ఎం సి సి ) సక్రమంగా అమలు అవుతుందా లేదా అని పరిశీలించాలి80 సంవత్సరాల పైబడిన వారికి ఇంటి వద్దనే ఓటు వేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలిపోలింగ్ సిబ్బందిని... వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు తగు చర్యలు తీసుకోవాలిడిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుంచి పోలింగ్ స్టేషన్ కు ఎంత సమయం పడుతుంది, రోడ్లు ఎలా వున్నాయి,బస్సులు ఎన్నికావాలి, బి ఎల్ ఓ ల సమాచారం అన్ని అవగాహన కల్గివుండాలిపోలింగ్ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు ఎదురైన... వాటిని తక్షణమే పరిష్కరించాలి. లేదా జిల్లా యంత్రాంగానికి తెలియచేయాలితమ ఆధీనంలో రిజర్వులో ఉన్న ఈవిఎం లు, వి వి ప్యాట్స్ ను.. అలాగే రిజర్వు సిబ్బందిని అవసరమైనప్పుడు వినియోగించాలిపోలింగ్ ప్రక్రియ పూర్తి అయిన తరువాత ఈవిఎం , వి వి ప్యాట్స్ ను.. స్ట్రాంగ్ రూములో భద్రపరించేందుకు చర్యలు తీసుకోవాలి పిఓలు, ఏపిఓలహొసంబంధించిన ఫోన్ నెంబర్లను సెక్టోరియల్ అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారుఈ కార్యక్రమంలో కడప, జమ్మలమడుగు, బద్వేల్, పులివెందుల ఆర్డీవోలు మధుసూధన్,శ్రీనివాసులు,వెంకట రమణ, వెంకటేశం, సిపివో వెంకటరావు, నోడల్ అధికారులు, డీఎస్పీలు, సెక్టార్ పోలీసు అధికారులు, తహశీల్దార్లు, సెక్టరోల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు




కడప, జనవరి 23 (తరణం ప్రతినిధి) జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి-ఎస్ .బాబా ఫక్రుద్దీన్ సూచనల మేరకు కడప నగరం పక్కీరు పల్లె లో ఉన్న వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల నందు లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులచే న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా చట్టరీత్యా నేరము, లింగ సున్నితత్వం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, లోకాయుక్త, లీగల్ సర్వీస్ అథారిటీ యాక్ట్, ఫోక్సో చట్టం, ప్రామిసరీ నోట్, చెక్ బౌన్స్, ఉచిత న్యాయ సహాయము, లైంగిక వేధింపుల నిరోధక చట్టం, 2013 (పోక్సో చట్టం 2013), డొమెస్టిక్ వయోలెన్స్ యాక్ట్, 498 సెక్షన్ మొదలగు అంశాలను వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కడప వారిని సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కడప అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ -పి. మనోహర్, కడప డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ డిస్ట్రిక్ట్ ఎయిడ్స్ కంట్రోల్ బోర్డ్ - భాస్కర్ , వివేకానంద మహిళా డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డి ఎస్ ఆర్ మనోహర్ రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ ఎన్ పి. మధుసూదన్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, లెక్చరర్స్ మరియు వివేకానంద మహిళ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వైభవంగా కోదండ రాముడికి పూజలు

**- ప్రజలను ఆకట్టుకున్న చిన్నారుల కోలాటాలు**

**-కార్యక్రమాలకు సహకరించిన జనసేన నేత అతికారి కృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు**



సిద్దవటం జనవరి 23 ( తరణం విలేఖరి పత్తి శ్రీనివాసులు )అయోధ్యలోని అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయింది.కోట్లాది భారతీయుల కళ సాకారమైంది.శ్రీరాముడి జన్మస్థలం అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా,మండలంలోని బాకరాపేట గ్రామంలో వెలసిన కోదండ రామాలయంలో సీతారామ లక్ష్మణుల,ఆంజనేయ స్వాములవారికి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామ పురవీధుల్లో కోలాటాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి.స్వామివారిని తిలకించడానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.మధ్యాహ్నం కీర్తిశేషులునాగం లక్ష్మిరెడ్డి ఆయన కుమారుడు నాగం నరసింహారెడ్డి ఆధ్వర్యంలో గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు సహకరించిన రాజంపేట జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణ వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.కోలాటాలకు అడిగిన వెంటనే స్పందించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన జనసేన పార్టీ నాయకుడు అతికారి కృష్ణకు సీతారామ లక్ష్మణ అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని తెలియజేశారు.

# ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించండి.

**-గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా**





కడప, జనవరి,23 (తరణం బ్యూరో): ప్రజల అభ్యున్నతి కోసమే అహర్నిశలు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని దీవించాలని రాష్ట్ర

ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు.మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'లో భాగంగా...40 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్. బలస్వామి రెడ్డి ఆధ్వర్యంలో మరియపురం పరిధిలోని చౌటపల్లి రోడ్డు సూర్యా కాంప్లెక్స్ సమీపంలోని పలు వీధులు, ప్రాంతాలను సందర్శించారు. తొలుత సూర్యా కాంప్లెక్స్ వద్ద నుండి ప్రారంభించారు. 149 వరోజైన గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా కు 40 డివిజన్ పరిధిలోని కాలనీవాసులు, అభిమానులు, నగర ప్రజానీకం, మహిళలు పూలమాలలతో, బాణసంచాతో ఘనంగా సాదర స్వాగతం పలికారు.ఈ సందర్బంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని అడిగి తెలుసుకున్నారు... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వారికి వివరించి, వార్డు లోని అన్ని ఇళ్లకు తిరుగుతూ కుటుంబాలను కలుసుకోవడంతో పాటు, వారు పొందుతున్న లబ్ది సమాచారంతో కూడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్ను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రతి కుటుంబం లబ్ది చేకూరిందని ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకొని వారి సంక్షేమం కొరకు నవరత్నాల పథకాలను ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉన్నా ఇంత గొప్పగా పేదల గురించి ఆలోచించి సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. సంవత్సరంలో ప్రతినెల క్యాలెండర్ పద్ధతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చి వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటి ముంగిటకు చేర్చామన్నారు. గత ప్రభుత్వాలు అవ్వతాతల గురించి ఆలోచన చేయలేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అవ్వ తాత ముఖంలో చిరునవ్వు చూడాలని ప్రతినెల ఒకటో తేదీ ఉదయాన్నే తెల్లవారుజామునే ఇంటి తలుపుతట్టి వృద్ధాప్య పెన్షన్ అందజేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా ఎవరైనా సంక్షేమ పథకాలు కోల్పోయి ఉంటే వారికోసం జగనన్నకు చెబుతాం కార్యక్రమాన్ని నిర్వహించి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నిండు దీవెనలు అందించాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఏదో ఒక పథకం ద్వారా ప్రతి గడపకు లబ్ది చేకూరిందని ఆనందం వ్యక్తం చేసిన లబ్ధిదారులు:- 1)ముడి రెడ్డి ఆనంద్ రెడ్డి అనే తన కుటుంబానికి ఎంతో లబ్ది చేకూరిందని వృద్ధ్యాప్య పింఛన్ కోసం దూర భారం వెళ్లే వారిమని ఇప్పుడు వాలంటీరు వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే తెచ్చి ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేసింది. అలాగే ఇన్పుట్ సబ్సిడీ, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్ ఆర్ రైతు భరోసా, వైయస్సార్ పింఛన్ కానుక, పథకాల ద్వారా రూ. 04 లక్షల 68 వేల 488 లు లబ్ధి పొందామని ఈ ప్రభుత్వానికి ఎల్లప్పుడూ బాసటగా ఉంటామని ఆనందం వ్యక్తం చేసింది2)గౌరబత్తిన శ్రీదేవి అనే మహిళ మన జిల్లా ముద్దుబిడ్డ వైయస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుండి మా కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని ఆనందం వ్యక్తం చేసింది. ఇందులో వైఎస్ ఆర్ పింఛన్ కానుక,జగనన్న తోడు, జగనన్న విద్య దీవెన, జగనన్న వసతి దీవెన, వైఎస్ ఆర్ రైతు భరోసా, వంటి పథకాల ద్వారా రూ. 02 లక్షల 09 వేల 653 లు లబ్ధి చేకూరిందని దీంతో మా కుటుంబం అంతా సంతోషంగా ఉన్నామని, మా చల్లని దీవెనలతో ఇలాంటి ముఖ్యమంత్రి నిండు నూరేళ్లు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. 3)సంగటి రామ సుబ్బా రెడ్డి అనే తనకు తన కుటుంబానికి వైఎస్ ఆర్ రైతు భరోసా, జగనన్న తోడు, వైఎస్ ఆర్ పింఛన్ కానుక, వైఎస్ ఆర్ సున్నా వడ్డీ వంటి పథకాల ద్వారా రూ.1 లక్ష 72 వేల 005 లు రాష్ట్ర ప్రభుత్వం అందించిందని ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం సహాయం అందించలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి కి కలకాలం రుణ పడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి తోపాటు 40 వ డివిజన్ కార్పొరేటర్ ఆర్ బాలస్వామి రెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బంగారు నాగయ్య యాదవ్, ఇతర కార్పొరేటర్లు శ్రీరాంజన్ రెడ్డి, రెడ్డి ప్రసాద్, ఐస్ క్రీం రవి, త్యాగరాజు, యువ నాయకులు ఉమైర్ నాయకులు ఎస్. బి. అహమ్మద్ బాషా, అఫ్జల్ ఖాన్, నరపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, జయచంద్రా రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, సంపత్, మహిళా నాయకురాల్లు టివి సుబ్బమ్మ, నారాయణమ్మ, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బత్యాల ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ గారి 41వ జన్మదిన వేడుకలు



రాజంపేట.జనవరి.23 (తరణం ప్రతినిధి)తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 41వ జన్మదిన సందర్భంగా మంగళవారం రాజంపేట పట్టణంలోని బత్యాల భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పధాధికారులతో కలసి కేకులు కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ ఈ రాష్ట్రానికి ఒక యూత్ ఐకాన్ అని ఆయన చేసిన యువగళం పాదయాత్ర ఒక ప్రభంజనాన్ని సృష్టించిన విషయం మనందరికీ తెలుసని ఆయన ముందు చూపుతో రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికరులు, లోకేష్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

OWNED, PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 31/41 DEVUNI KADAPA, PATHAKADAPA, PATHAKADAPA VILLAGE, CUDDAPAH MANDAL, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT 31/41 BRAHMIN STREET, DEVUNI KADAPA, PATHA KADAPA, YSR/KADAPA-516002, DISTRICT KADAPA, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email: tharanamkvsm@gmail.com.